వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

- బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు -

విశాలాంధ్ర - తిరుపతి : వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించడమే ఎపిఎస్‌ఎడిసిఎల్ లక్ష్యమని ఆ సంస్థ చైర్మన్ %ఉ% మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండిగా కె.సంతోష రావు శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో సిఎండిగా బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వినియోగదారులకు మరింత మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. సంస్థలో ఐటి వింగ్ ను బలోపేతం చేయడం ద్వారా వినియోగదారులకు సత్వర, మెరుగైన సేవలందిస్తామన్నారు. అదేవిధంగా ఐటి వింగ్ తో అనుసంధానం చేస్తూ ఆధునాతన సాంకేతికతతో ఎనర్జీ ఆడిట్ ను నిర్వహించడం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలను తగ్గించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులకు పగటిపూట 9 గంటల విద్యుత్తు సరఫరాతోపాటు గృహ, పారిశ్రామిక ఐవినియోగదారులకు కూడా నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు. వ్యవసాయ విద్యుత్ సర్వీసులను సకాలంలో విడుదల చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గత తొమ్మిది నెలల కాలంలో 65,207 సర్వీసులను విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్ ను మంజూరు చేసే స్థాయికి సంస్థ చేరుకుంటుందన్నారు. ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండిగా కె. సంతోష రావు పదవీ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎస్. బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, ఎస్.హెచ్. రషీద్, వి. సురేష్ కుమార్, వై. లక్ష్మీనరసయ్య, డి.వి. చలపతి, పి. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, కె. విజయకుమార్ రెడ్డి, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రటరీ ఎ. రాధా జయశ్రీ, ఓఎస్డి ఎన్. శ్రీనివాసులు, తితిదే బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది కలిసి ఆయనకు అభినందనలు తెలియజేశారు.

ఎపిఎస్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం: పాదచారుల దాహార్తిని తీర్చేందుకు వీలుగా ఎపిఎస్ పిడిసిఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష్ రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదచారుల కోసం ప్రతి రోజూ ఉదయం మజ్జిగ, సాయంత్రం వరకు చల్లటి తాగునీరును అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ వి. ఎస్. బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, వై. లక్ష్మీనరసయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, జనరల్ మేనేజర్ యం. గోపాలకృష్ణ, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ యం. కృష్ణా రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్లు కె. సహదేవరెడ్డి, పి. సురేంధర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాసు రెడ్డి, వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీ.ఈ.ఎస్.లో టీ.బి రోగులకు పోషక ఆహార కిట్లు ప్రధానం

విశాలాంధ్ర - కుప్పం : ప్రపంచ క్షయ వ్యాధి (టీ.బి) నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి టీ.బి ముక్తి భరత్ అభయాన్ నిక్షయ్ మిత్ర ప్రోగ్రాం లో భాగంగా పీ.ఈ.ఎస్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా. ప్రొఫెసర్ ఎమ్ . ఆర్ దొరస్వామి టీ.బి రోగులకు పోషక ఆహారం అందజేయాలనే ఆకాంక్షతో ఈ రోజు పీ.ఈ.ఎస్ వైద్య కళాశాల ఆడిటోరియం నందు పోషకాహార కిట్ల ప్రధానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , డీన్ డా. కృష్ణా రావు , మెడికల్ సూపరింటెండెంట్ డా. చెన్నబసవ పాటిల్ , వైస్ ప్రిన్సిపాల్ డా. ర్యాలీ సుబ్బా రావు, హేమరైటిస్ ప్రొఫెసర్ డా.విశ్వేశ్వర్ రెడ్డి , అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డా. మోహన్ రూప , జిల్లా పబ్లిక్ ప్రైవేట్ టీ.బి కోఆర్డినేటర్ వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం ఆహార లోపం ఉండేదని ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని ప్రస్తుతం వ్యాయామం, మంచి ఆహార అలవాట్లు లేక ఇన్ఫెక్షన్ లు అధికమవుతున్నదని అందులో భాగమే క్షయ వ్యాధి అని తెలియజేసారు. ఈ వ్యాధి ప్రాణాంతకమైనది కాదని ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని దీనిని సరైన సమయంలో గుర్తుంచి 6 నెలల పాటు మందులు తీసుకున్న ట్లైతే వ్యాధిని నివారించవచ్చునని తెలియజేసారు. ప్రస్తుతం అన్ని గవర్నమెంట్, ప్రయివేట్ ఆసుపత్రులలో క్షయ వ్యాధి మందులు లభ్యమవుతున్నదని వ్యాధి కలిగిన వారు డాక్టర్ సలహా మేరకు కచ్చితంగా మందులతో పాటు మంచి పోషక ఆహారం తీసుకోవాలని, చెక్కెర వ్యాధి బీపీ, దీర్ఘ కాలిక వ్యాధులు వున్నవారు కూడా టీ.బి మందులు వాడవచ్చునని తెలియజేసారు. ఈ సందర్భంగా డా. దొరస్వామి నాయుడు టీ.బి వ్యాధి రహిత దేశంగా చూడాలనే ఆకాంక్షతో ప్రతి టీ.బి వ్యాధి గ్రస్తునికి నెలకు సరిపడ పోషక ఆహారం కలిగిన బ్యాగ్ లను అందించారు. ప్రతి నెల ప్రతి ఒక్కరికి వ్యాధి తగ్గు వరకు పోషక ఆహారం అందించనున్నట్లు తెలియజేసారు. టీ.బి రోగులకు పోషక ఆహారం అందించుటకు ముందుకొచ్చిన డా. దొరస్వామి నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఉద్యోగాల పేరుతో మోసగించిన ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు: గ్రామ వార్డు సచివాలయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని సుమారు రూ.30 లక్షల వరకు మోసం చేసిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు చిత్తూరు క్రైమ్ పోలీసులు తెలిపారు. 2015వ సంవత్సరంలో గ్రామ వార్డు సచివాలయాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకులైన నిరుద్యోగులను టార్గెట్ చేసి వారి వద్ద నుండి సుమారు 30 లక్షల వరకు డబ్బులు వసూళ్లు చేసినట్లు పేర్కొన్నారు . చిత్తూరు నగరంలో మిట్టూరు నందు నివాసముంటున్న ఎస్.లక్ష్మీ అనే మహిళ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు కాజేసిన వారి పై చిత్తూరు క్రైమ్ పోలీసులుకు ఇచ్చిన ఫిర్యాధు మేరకు చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వై.రిశాంత్ రెడ్డి, ప్రత్యేక చొరవతో చిత్తూరు క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించి శుక్రవారం ముద్దాయిలైన ముగ్గిరిని క్రైమ్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు చిత్తూరు నగరం ఎఫ్ సి ఐ గోడౌన్ వద్ద అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించడం జరిగిందని వివరించారు. ఈ కేసులో నిందితులైన ఏలూరు జిలా శాంతినగర్ కు చెందిన బత్తుల శ్రీనివాస రావు,బత్తుల జయకృష్ణ ప్రియ, చిత్తూరు జిల్లా గుడిపాలకు చెందిన ఏ.దశరథ, లను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

గృహనిర్మాణ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలుతప్పవు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో పురోగతిపై డివిజన్ స్థాయి సమావేశంలో భాగంగా తిరుపతి డివిజన్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లో లేఔట్ లలో, స్వంత స్థలాల్లో వివిధ దశలలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులతో అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి తిరుపతి వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తిరుపతి రెవెన్యూ డివిజన్ కు సంబంధించిన డివిజన్ స్థాయి సమావేశంలో మునిసిపల్ సిబ్బంది, తాసిల్దార్లు, ఎంపిడిఓ లు, హౌసింగ్ అధికారులు, %=ఔ%, విద్యుత్తు, డి ఆర్ డి ఎ, మెప్మా తదితర సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా తిరుపతి డివిజన్ పరిధిలో మంజూరైన గృహాలు మొత్తం చూస్తే జిల్లాలో మంజూరు అయిన గృహాలలో సుమారు యాభై శాతం ఉన్నాయని దీనిపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి అధికారులు పని చేయాలన్నారు. డివిజన్ లో మంజూరు అయిన 33296 గృహాలలో వివిధ దశలలో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని, వాటిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంతవరకు 4752 పూర్తి అయినవాటితో పాటు రూఫ్ స్థాయిలో ఉన్న 1241 మరియు పై కప్పు స్థాయిలో ఉన్న 635 వాటిని పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష ముఖ్య లక్ష్యం క్షేత్ర స్థాయిలో గృహ నిర్మాణంలో అధికారులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకుని వాటికి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం అని అన్నారు.లేఔట్ వారీగా కలెక్టర్ సమీక్షిస్తూ చిందేపల్లిలో పిల్లర్ స్థాయి, బీమ్ స్థాయిలో ఉన్నవాటిని సుమారు 2500 ను పునాది స్థాయికి తీసుకు రావాలని, సిమెంట్, స్టీల్ తగినంత ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టేజి వారీగా కన్వర్షన్ లక్ష్యం మేరకు అందిపుచ్చుకుని పురోగతి సాధించాలని నిర్లక్ష్య ధోరణి వహిస్తే చర్యలు తప్పవని లేఔట్ ఇంచార్జిలను హెచ్చరించారు. ఇప్పటి నుండి తిరుపతి మునిసిపల్ కమీషనర్ స్థాయిలో కేటగిరీ3 లేఔట్ లపై రెండు రోజులకు ఒకసారి గృహ నిర్మాణ సమీక్షలు నిర్వహించి స్టేజి కన్వర్షన్ లో పురోగతి చూయించాలని హితవు పలికారు. అలాగే ఎం.కొత్తపల్లి, కల్లూరు, జీపాలెం, సూరప్పకాసం లేఔట్ లలో ఆశించిన పురోగతి ఉండాలని అన్నారు. కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకుని పురోగతి సాధించాలని, హౌసింగ్ అధికారులు, లేఔట్ ఇంఛార్జిలు సంబంధిత అధికారులు గృహ నిర్మాణ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత తో ప్రణాళికా బద్ధంగా రోజు వారీగా స్టేజి వారీ పురోగతి ఉండేలా పనిచేయాలని హెచ్చరించారు. బిబిల్, పునాది స్థాయిలలో ఉన్న గృహ నిర్మాణాలను స్టేజి కన్వర్షన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పురోగతి చూయించాలనీ లేఔట్ ఇంఛార్జి లను ఆదేశించారు. చిన్న చిన్న కాంట్రాక్టర్లను గుర్తించి గృహ నిర్మాణంలో పురోగతి చూయించాలని, అధికారులు మనసు పెట్టి ఈ కార్యక్రమం నాది అని అనుకున్నప్పుడు పురోగతి సాధ్యం అని హితవు పలికారు. మండలాల వారీగా సమీక్షిస్తూ హౌసింగ్, రెవెన్యూ, ఎంపిడిఓ, సచివాలయం సిబ్బంది, విద్యుత్తు,ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు.అలాగే లబ్ధిదా రుల స్వంత స్థలంలో ఇంటి నిర్మాణం వేగవంతం చేసి పురోగతి చూయించాలని ఆదేశించారు. ఇంటి నిర్మాణ మెటీరియల్ తీసుకుని ఇంకా ప్రారంభించకుండా లేదా స్టేజి కన్వర్షన్ లేకుండా ఉన్నటువటుంటి లబ్ధిదారులను సంబంధిత ఇంజినీరింగ్ అసిస్టెంట్ లు, అధికారులు ఉదయమే వెళ్లి మోటివెట్ చేసి తప్పనిసరిగా పురోగతి ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అయినప్పటికీ ఇంటి నిర్మాణంలో స్టేజి పురోగతికి ఆసక్తి చూపని లబ్ధిదారులు సత్వరమే ప్రారంభించే విధంగా ఉండాలని, లేనిచో వారి నుండి ప్రభుత్వం నుండి వెచ్చించిన నిధులను తిరిగి కట్టాల్సి ఉంటుందని, పేద ప్రజలకు కేటాయించిన ఇళ్ళ నిర్మాణాలలో అలసత్వం సహించేది లేదని హెచ్చరించారు.అధికారులు తగినన్ని ఇటుకలు, సిమెంట్ తదితర గృహ నిర్మాణ సామాగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే విద్యుత్తు కనెక్షన్లు పెండింగ్ లేకుండా ఎలక్ట్రిసిటీ వారు కరెంట్ కనెక్షన్లు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు అందరు సమన్వయంతో పని చేసి, క్షేత్ర స్థాయిలో వెళ్లి గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే ఇల్లు కట్టుకొనేందుకు పునాది స్థాయి పూర్తి అయిన వారికి లోన్ కావాలని కోరే లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక సహకారం డి ఆర్ డి ఏ, మెప్మ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లే అవుట్ లో త్రాగు నీటి కనెక్షన్ల ఏర్పాటుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్డీఓ కనక నరస రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పథక సంచాలకులు వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఈ మనోహర్, మనోహర్ మరియు ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ ఈ విజయ కుమార్, ఏపీఎస్పీడీసీల్ ఎస్ఈ కృష్ణా రెడ్డి, పిడి డిఆర్డిఎ జ్యోతి, డిప్యూటీ మునిసిపల్ కమిషనర్ చంద్ర మౌలీశ్వర్ రెడ్డి, డివిజన్లోని తాసిల్దారులు, ఎంపీడీవోలు, విద్యుత్తు, డిఆర్డిఏ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సమాచార శాఖ మంత్రి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారిని శుక్రవారం ప్రాతః కాల సమయంలో అభిషేక సేవలో సేవించి దర్శించుకున్న రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ, సినిమాటోగ్రఫీ మరియు వెనుక బడిన తరగతుల శాఖా మంత్రి వర్యులు శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ. శ్రీవారి దర్శన అనంతరం మంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుగు పయనం అయ్యారు. రేణిగుంట విమానాశ్రయం నందు మంత్రి వర్యులకు సాదర వీడ్కోలు పలికిన జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య మరియు జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార ఇంఛార్జి అధికారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24న జీ తెలుగులో 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్

విశాలాంధ్ర -తిరుపతి: జీ తెలుగు ఛానల్‌లో రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24 న ప్రారంభం కానుందని ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ఓ చిత్రకారిణి, ఓ పోలీసు అధికారి మధ్య సాగే ప్రణయగాథనే ఈ సీరియల్. ఇద్దరి జీవితాల్లో ప్రమాదం రూపంలో విధి నడిపించే కథతో సాగే ఈ సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వబో తుందన్నారు. తన అభిరుచిని సానబెడుతూ మంచి కళాకారిణిగా రాణిస్తూ కుటుంబ బాధ్యతలతో సాగిపోతున్న రాధిక జీవితం ప్రమాదం బారినపడి ఏమైపోయింది?, హాయిగా సాగిపోతున్న ఓ పోలీసు అధికారి జీవితంలో సంభవించిన పెనుప్రమాదం అతనిని ఎలా మార్చింది? మోడువారిన అతని మనసుని ప్రేమ ఎలా కరిగించింది? ఈ భిన్న ధ్రువాల మధ్య ప్రేమ ఎలా వికసిస్తుంది? అనే అంశాలు 'రాధకు నీవేరా ప్రాణం' లో ఉన్నాయన్నారు. ఈ సీరియల్లో నిరుపమ్ పరిటాల, గోమతి ప్రియ జంటగా నటిస్తుండగా, చైత్రా రాయ్ కీలకపాత్రలో కనిపించనున్నారన్నారు. 'రాధకు నీవేరా ప్రాణం', ఈ నెల 24న ప్రారంభం అయ్యి, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు, జీ తెలుగులో ప్రసారం కానుందని, ఆదరించాలని కోరారు.

గాలీ భీభత్సం నేలరాలిన మామిడి



విశాలాంధ్ర - కార్వేటినగరం: వాతావరణంలో ఏర్పడ్డ స్వల్ప మార్పులతో అకాలంగా వీచిన గాలి బీ భత్సానికి అరకొరగా ఉంటున్న మామిడి నేలరాలింది. మండల పరిధిలోని కోదం డారామపురం, సీడీ కండ్రిగ పంచాయతీలలో శుక్రవారం మధ్యాహ్నం చిరు జల్లులతో పాటు, గాలులు జోరుగా వీయడంతో మామిడి రైతులకు అపార నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. చీడ పీడల నివారణకు మూడు నుంచి ఐదు సార్లు లక్షల రూపాయలు వెచ్చించి మందులు పిచికారీ చేసి కాపాడుకున్న . కాయలు అకాలంగా వీచిన గాలులకు పూర్తిగా రాలిపోయి అపార నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకి రంజాన్ తోఫా

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం బీసీఎన్ విద్యాసంస్థల చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో కుప్పం ప్రాంతంలోని రంజాన్ పండుగను పురస్కరించుకుని 110 కుటుంబాలకు రంజాన్ తోఫానీ బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ వారు అందించారు. ఈ కార్యక్రమం బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజు, బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఎన్. శాంత చేతుల మీదగా కుప్పంలోని పేద మహిళ ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందించారు. కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు ప్రతి పండుగను తమ పండుగగా భావించి ఈరోజు రంజాన్ తోఫాగా తమకు ఈ విధంగా సహాయం చేయడం ఎంతో ఆనందకరంగా ఉందంటూ ఆ మహిళలు తెలిపారు. అంతేకాకుండా తమ పండుగకు వారి వంతుగా సహాయం అందించిన బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు అన్సర్, నబి, గనివుల్లా, అల్లాహ్ బక్ష తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలంలో రాష్ట్రం సర్వనాశనం

- పులివర్తి సుధా రెడ్డి

విశాలాంధ్ర - పాకాల: జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సర్వనాశనమైనదని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాకాల మండలంలోని సామిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో సుధా రెడ్డి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. సంక్షేమ పథకాల పేరు చెప్పి బటన్ నొక్కుడు కార్యక్రమంతో పది రూపాయల ప్రజలకు ఇచ్చి 100 రూపాయలు ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారన్నారు. ఇంటి పన్నులు పెంచి చెత్తపై పన్నులు విధించడంతోపాటు విద్యుత్ చార్జీలు , బస్సుచార్జీలు విపరీతంగా పెంచారని దీనికి తోడు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇదే కాకుండా రాష్ట్రంలోని ఉద్యోగస్తుల తో పాటు అన్ని వర్గాల ప్రజలు వైసిపి ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల కష్టాలు తీరాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఒక్కటే పరిష్కారమని కావున వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ నాగరాజు నాయుడు ప్రధాన కార్యదర్శి ఫల్గుణ కుమార్ నాయకులు భువనేశ్వర్ రెడ్డి, ప్రవీణ్, మోహన్ , ప్రసాద్ రావు , జయరాం , బాబు , బాలాజీ ,వి వి చౌదరి ,సావిత్రి , చాముండేశ్వరి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ డిప్యూటీఈవోగా లోకనాథం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ డిప్యూటీ ఈవోగా లోకనాథం శుక్రవారం నియమితులయ్యారు. ప్రస్తుతం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీవో గా ఉన్న లోకనాథంను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో గా నియమిస్తూ టిటిడి హెచ్ ఆర్ విభాగపు డిప్యూటీ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇప్పటివరకు శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవోగా పనిచేసిన రమేష్ బాబును హైదరాబాదులోని శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో గా బదిలీ చేశారు. అలాగే తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఈవో ఇన్చార్జిగా గోవిందరాజులను నియమించారు.

విదేశీ కరెన్సీ మార్పుకు కేంద్రం నుంచి టీటీడీకి గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీలో పేరుకుపోయిన విదేశీ కరెన్సీ మార్పునకు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. శ్రీవారికి భక్తులు సమర్పించే ఫారిన్ కరేన్సి ని బ్యాంకులో డిపాజిట్ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరిన టీటీడీకి కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించింది.ఫారిన్ కరేన్సి సమర్పించిన దాతలు వివరాలు లేకపోయినా బ్యాంకులో డిపా జిట్ చేసుకునేందుకు టిటిడికి మినహాయింపు ఇస్తున్నట్లు లేక టిటిడి కి అందింది.భక్తులు శ్రీవారికి సమర్పించిన కానుకలుగా వాటిని పేర్కోన్నాలని కేంద్ర ప్రభుత్వం లేఖలో స్పష్టం చేసింది. సెక్షన్ 50 ప్రకారం టిటిడికి మాత్రమే ఇలాంటి మినహాయింపు ఇస్తున్నట్లు కుడా టిటిడికి కేంద్ర హెూంశాఖ కార్యదర్శి ముత్తుకుమార్ సమాచారం అందించారు.గతంలో ఫారిన్ కరేన్సి డిపాజిట్లు వ్యవహారంలో టిటిడికి మూడు కోట్లు జరిమాన విధించిన కేంద్ర ప్రభుత్వం జరిమాన చెల్లించిన అనంతరం ఫారిన్ కరేన్సి డిపాజిట్లు చేసుకునేందుకు లైసెన్స్ ను కూడా రెన్యూవల్ చేయడం జరిగింది. అలాగే ఫారిన్ కరేన్సీ డిపాజిట్ చేసే సమయంలో దాతల వివరాలు తెలపాలన్న నిభందనను కూడా సడలించింది.

రాస్ ముస్లిం మహిళా పొదుపు సంఘాల సభ్యులకు ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాస్ మహిళా వాణి కార్యాలయం, పానగల్ శ్రీకాళహస్తి నందు, రాస్ మహిళా ముస్లిం పొదుపు సంఘాల సభ్యుల నడుమ ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ఉన్న అన్ని సంఘాల ముస్లిం సభ్యులతో కలసి ముందస్తుగా ఈ వేడుకలను ముస్లిం మత గురువుల పర్యవేక్షణలో, రాష్ట్రీయ సేవాసమితి పొదుపు సంఘాల డైరెక్టర్ వి.నాగరాజు ఆధ్వర్యంలో రంజాన్ యొక్క విశిష్టత తెలియజేశారు. ఈ మాసంలో 30 రోజుల ఉపవాస దీక్ష యొక్క పవిత్రతను, ఇస్లాం ధర్మాలను, మహమ్మద్ ప్రవక్త యొక్క ప్రవచనాలను, ఖురాన్ యొక్క గొప్పతనాన్ని, అల్లాను ప్రార్థించే దానివలన జరిగే మంచిని గురించి వివరించారు. ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఈ మాసంలో ఉపవాస దీక్షలు ఎంతో విశిష్టమైనవని, మన సంస్థలో కుల, మతాలకు అతీతంగా, అందరిని సమానంగా, పారదర్శంగా చూసుకునే సంస్థ అని, ముస్లిం సోదరీమణులందరూ ఆడబి డ్డలను, మగ బిడ్డలను సమానంగా చూడాలని, ఉన్నతమైన చదువులను చదివించి, మంచి సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలని, చిన్న వయసులోనే పెండిండ్లు చేయకుండా ఉండాలని తెలి పారు. విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి హాజరైన ప్రతి ఒక్కరికి కూడా ఆష్, పండ్లు, ఫలహారాలు, బిర్యానీతో రోజాను విడిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువులు, రాస్ సిబ్బంది, క్లస్టర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గా మైదానంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేయించిన చైర్మన్



విశాలాంధ్ర - పుంగనూరు: ముస్లిం సోదరుల అతి పవిత్రమైన పండుగ రంజాన్ మాసం కావడంతో గత నెల రోజులుగా ఉపవాస దీక్షలు ఉండి శనివారం రోజుతో ముగింపు అయ్యే అవకాశం ఉన్నందున ముస్లిం సోదరులంతా ప్రశాంతంగా ప్రత్యేక ప్రార్థనలు చేసుకునే విధంగా ఈద్గా మైదానంలో మున్సిపల్ చైర్మన్ హలీం భాష అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెస్ సలీం కార్యదర్శి సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ప్రత్యేక పారిశుద్ధ పనులు మున్సిపల్ సిబ్బంది చేత చేయించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హలీం భాషమాట్లాడుతూ పట్టణం మరియు మండలంలోని ముస్లిం సోదరులంతా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా పట్టణ పురివిధుల్లో ర్యాలీగా వస్తు ఈద్గా మైదానం చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేసుకోనీ అల్లా ఆశీస్సులు పొందాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అంజుమన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దక్కిలి మండల టిడిపి అధ్యక్షుని సెల్ఫీ చాలెంజ్

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి -గూడూరు జాతీయ రహదారి నుండి మాటుమడుగు గ్రామానికి వెళ్లే సీసీ రోడ్డు, మరియు మాటుమడుగు బ్రిడ్జి నుండి ఎస్టీ కాలనీ కు వెళ్లే సిసి రోడ్డు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుమారు 5 కోట్లు రూపాయలతో నిర్మించడం జరిగింది. మాటుమడుగు గ్రామంలో ఇంత పెద్ద మొత్తములో ఈ ప్రభుత్వంలో నిర్మించిన ఒక్క రోడ్డును చూపించగలరా. దక్కిలి టిడిపి మండల అధ్యక్షుడుపాలెంరెడ్డి కోటేశ్వర్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు.

ప్రభుత్వ మద్యందుకాణం వాచ్ మెన్ పై హత్యాయత్నం

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో గురువారం అర్ధరాత్రి ప్రభుత్వ మద్యం దుకాణంనందు వాచ్మెన్ గా పనిచేస్తున్న ఓ వ్యక్తిపై మరో యువకుడు హత్యా యత్నం చేశారు. పోలీసులవివరాల మేరకు గురువారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పట్టణ పరిధిలో సాయికుమార్ అనే యువకుడు పాత బస్టాండ్ సమీపంలో ఉన్న మద్యం దుకాణం వద్ద మద్యం కొనుగోలుకు గురువారం రాత్రి వచ్చాడు. అక్కడ విధులు నిర్వహిస్తున్న వాచ్మెన్ సుబ్బారావును మద్యం కావాలని అడిగాడు. దానికి సుబ్బారావు దుకాణాన్ని మూసివేసామని, రేపు ఉదయం దుకాణాన్ని తెరుస్తారని తెలిపారు. అందుకు ఆగ్రహించిన ఆ యువకుడు తన వద్దన్న బాటిల్లోని పెట్రోలు వాచ్మెన్ పై పోసి నిప్పు అంటించడానికి ప్రయత్నించాడు. ఈసంఘటనతో భయభ్రాం తులకు గురైన వాచ్మెన్ కేకలు వేయడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని,ఆ యువకుడ్ని అదుపులోకి ఆ యువకుడు పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరసింహారావు తెలియజేశారు.

రేపు పుష్పగిరి మఠంలో గురుసంక్రమణ పరిహార హెూమం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణం తేరువీధిలోని పుష్పగిరి మఠంలో ఈ నెల 23వ తేదీ ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గురు సంక్రమణ పరిహార హెూమం నిర్వహించనున్నారు. నవగ్రహాలలో పంచమ గ్రహమైన గురుగ్రహం ఈ నెల 22వ శనివారం రాత్రి 11.30గంటలకు మీన రాశి నుంచి మేష రాశిలోకి ప్రవేశించనుంది. ఇందులో భాగంగా పుష్పగిరి మఠంలో శ్రీ జయనిధి సేవా సంఘం వారు గురుగ్రహ సంక్రమణ పూజ, హెూమం నిర్వహిస్తారు. ఆ తరువాత శత్రు బాధా నివారణకు, రుణ విమోచనకు కాలభైరవ హెూమం చేయనున్నారు. గురుగ్రహం, కాలభైరవ అనుగ్రహం పొందడానికి ద్వాదశ రాశుల వారు పాల్గొని విమోచన పొందాలని నిర్వాహకులు శ్రీ జయనిధి సేవా సంఘం వారు కోరారు. మేషం, వృషభం, కర్కాటకం, కన్య, వృశ్చికం, మకరం, కుంభం రాశుల వారు పరిహార పూజ, హెూమం జరపించడానికి రూ.601లు చెల్లించవలసి ఉంటుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9494164422 ఫోన్ నంబరులో సంప్రదించాలని వారు కోరారు.

గాలివాన బీభత్సం

- రహదారిపై అడ్డంగా పడిన చెట్లు
- రాలిపోయిన మామిడికాయలు
- విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. శుక్రవారం మధ్యాహ్నం ఒక్కసారిగా గాలి వానతో ప్రారంభమై వానతో బీభత్సం చేసింది. చెట్టు కొమ్మలు విరిగి,దుకాణం రేకులు, షాపు బోర్డులు గాలికి ఎగిరిపో యాయి. సుమారు గంట సేపు ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలో సంత జరుగుతున్న ప్రాంతంలో చెట్లు విరిగి అడ్డంగా పడిపోవడంతో వ్యాపారస్తులు తడిసిన కూరగాయలతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.గాలివాన బీభత్సతో వరదయ్యపాలెం శ్రీకాళహస్తి రోడ్డుపై విపరీతమైన చెట్లునేలకొరిగారు రోడ్డుకి కూలిన చెట్లు, విరిగిన కరెంట్ స్తంభాలు, ధ్వంసమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఒక్కసారిగా దాదాపు గంటసేపు బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులో భారీ వర్షం కురిసి బీభత్సం సృష్టిం చింది. నాలుగు గంటల సేపు వాహనాలు రాకపోకలు స్తంభించిపోయాయి, ప్రయాణికులు, ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రైవేట్ సంస్థలు విధులు ముగించుకొని గృహాలకు చేరుకుంటున్న ఉద్యోగస్తులు ప్రయాణంలో ఇరుక్కుపో యారు, మండల కేంద్రంతోపాటు పలు ప్రాంతాల్లో కరెంట్ స్తంభాలు నెలకొరిగాయి. కరెంట్ సరఫరా లేకపోవడంతో ఎటువంటి ప్రమా దాలు జరగలేదు. ఆరుగాలం కష్ట పడి సాగు చేసిన మిర్చి పంటను రైతులు కల్లా ల్లో ఆరబెట్టి కున్నారు. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులు, ఈ దురుగాలులతో భారీ వర్షం కురవ డంతో మిర్చి తడిసి పోయింది. ప్ర స్తుతం మిర్చి పంటకు మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందన్న ఆశలో రైతులు ఆనందంగా ఉండగ, అకాల వర్షం నష్టం చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చే స్తు న్నారు. తడిసిన మిర్చి రంగుమారి ధర తగ్గిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మామిడి తోటలో ఉస్తారంగా మామిడి కాయలు రాలి పోయి మామిడి వ్యాపారస్తులు కృంగిపోయారు, అకాలంగా కురిసిన వర్షంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ముస్లిం సోదరులకు ఎన్.వి.ఆర్ ట్రస్ట్ రంజాన్‌తోఫా పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: చదల్లకు చెందిన యువ పారిశ్రామికవేత్త ట్రస్ట్ వ్యవస్థాపకులు అయిన శ్రీ యన్ వేణుగో పాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ట్రస్ట్ తరవున పుంగనూరు నియోజక వర్గంలోని సుమారు 1000 కుటుం బాలకు పైగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చదల్ల గ్రామ ంలోని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందించడం జరుగుతుంది. ఈసారి నియోజకవర్గ ంలోని అన్ని మండలాల్లోనూ సుమారు 1000 కుటుంబాలకు ఈ తోఫా అందించడం జరిగింది రాబోవు ప్రతి సంవత్సరం కూడా ముస్లిం సోదరులకు అండగా మా ట్రస్ట్ నిలబడు తుందని తెలియజేశారు. . ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు శివ కుమార్ రెడ్డి, నారాయణ రెడ్డి,జయపాల రెడ్డి, వెంకట రెడ్డి,శంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి,వెంకట రెడ్డి, మహేష్ రెడ్డి , కిషోర్ రెడ్డి, సందీప్ రెడ్డి ఆనంద రెడ్డి ముస్లిం సోదరులు సద్దాం, సర్దార్ బాషా, అర్షద్, ముబారక్ , వసీం తదితరులు పాల్గొన్నారు .

సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్

విశాలాంధ్ర - గంగవరం: తాగు, సాగు నీటి సౌకర్యార్థం గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్య మంత్రివర్యులు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారు రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేయాలనే తలంపుతో నదుల అనుసంధానానికి పూనుకొని అపర భగీరథుని వలె నిండు వేసవిలో కరువు ప్రాంతాలలో హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా నీటిని పరవళ్ళు తొక్కించి అప్పట్లోహెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువ పనులను 90 శాతంపూర్చెయ్యగా,ప్రస్తుత వైకాపా ప్రభుత్వం 10 శాతం పనులు పూర్తి చేయకపోయారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే వైకాపా నిర్లక్ష్యపు వైఖరికి నేడు మనకు కనిపిస్తున్న హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువ దుస్థితి నిదర్శనం అంటూ వైకాపా ప్రభుత్వానికి, అధికార పార్టీ నేతలకు ఆయన సెల్ఫీ చాలెంజ్ ను విసిరారు.

యువగలం పాదయాత్రకు వెయ్యి కేలోమీటర్లు

విశాలాంధ్ర - గంగవరం: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 78వ రోజైన నేటికి 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న శుభ సంద ర్భంగా తెలుగు యువత నాయకులు మదన్మోహన్ గౌడ్ మరియు శ్రీధర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మారె మా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలను కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలోనాయకులు కుట్టి, గిరిబాబు, లోకేష్, సుధాకర్, చెన్నరాయప్ప,వెంకటరమణ,సుబ్బ నాగయ్య,వాసు, శ్రీనివాసులు, సుబ్బు, భాస్కర్,నదీం, బాబాజాన్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పర్యటనలో ఇచ్చిన మాట నేరవెరుస్తున్నా

- ప్రముఖ వ్యాపారవేత్త రామచంద్ర యాదవ్!

విశాలాంధ్ర - పుంగనూర: నియోజకవర్గంలో అపరిస్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించి అభివృద్ధి చేయడానికి తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందని ప్రముఖ వ్యాపారవేత్త రామ చంద్రయాదవ్ మీడియాకు తెలియజేశారు ఆయన కొద్దీ రోజుల క్రితం పుంగనూరు మండలం కంగానెల్లూరు, మంగళం గ్రామాల్లో పర్యటించి ప్రజలను కలుసుకొని సమస్యలు తెలుసుకున్న ఆయన గ్రామస్తులకు కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీల మేరకు శుక్రవారం రోజున ఆయన తన టీం సభ్యుల చేతుల మీదుగా. గ్రామంలో సీతారామ లక్ష్మణ ఉత్సవ విగ్రహాల కొరకు తనవంతుగా రూ.1 లక్ష విరాళం ఈ రోజు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది అలాగే పూజగానిపల్లి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 1 లక్ష రూపాయలు అందజేశారు పుంగనూరులోనే ప్రజలకు అందుబాటులో ఉంటానని,నేరుగా వచ్చి ప్రజలు సమస్యలు తెలపవ చనని కోరారు పుంగనూరు అభివృద్ధి ధ్యేయంగా రాజకీయాల్లోకి వచ్చానని, జరిగే ఎన్నికల్లో ప్రజలు తనకు అండగా నిలబడితే అభివృద్ధి ఎలా ఉంటాదో చేసి చూపిస్తానని రామచంద్ర యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ సి వై టీం సభ్యులు అనిల్ మాజీ ఎంపీటీసీ ఆనంద్ , కిరణ్, కుమార్,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

పూడుపాము అక్రమ రవాణాకు పాల్పడిన ముగ్గురి అరెస్టు

విశాలాంధ్ర - వి. కోట: మండలంలోని మద్దిమా కులపల్లి గ్రామంలో గత నెల రెండో తేదీన ఒక ఇంట్లో పూడుపామును అక్రమంగా తరలించేం దుకు ఉంచుకున్నట్లు సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు అప్పట్లో పూడుపాము ను స్వాధీనం చేసుకొని అదే గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇదే సంఘటనలో పరారీలో ఉన్న మద్దిమా కులపల్లికి చెందిన మరళి, పూడుపాము బరువు పెంచేందుకు ఆహారాన్ని అందించే శబరి, వ్యాపా రంలో కీలకమైన వ్యక్తిగా ఎస్ఆర్ పురం మండలం కు చెందిన సుబ్రమణ్యం యాదవ్ ను శుక్రవా రం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎఫ్ఆర్వో నయాం అవి డిఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి. సిబ్బంది సుకు మార్, భారతి, కిషోర్ తదితరులు పాల్గొన్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

చరిత్రలో నిలిచిపోయేలా యువగళం పాదయాత్ర : కేతినేని వినోద్ కుమార్

- వెయ్యి కిలోమీటర్లు మైలురాళ్లు చేరుకోవడం పై ఎన్నారైలు సంబరాలు

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర దేశ చరిత్రలో నిలిచిపో యేలా ఉంటుందని అమెరికా ఎన్నారై కనెక్టకట్ తెలుగు తెలుగు యువత జనరల్ సెక్రెటరీ కేతినేని వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అమెరి కాలోని కనెక్ట్ కట్ రాష్ట్రంలో తెలుగు యువత ఆధ్వర్యంలో యువ గళం పాదయాత్ర వేయికిలో మీటర్లు చేరుకోవడంపై కేకు కోసి సంబరాలు చేసికొని విజయకేతనం చూపించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ గలం పాదయాత్ర వేయికిలోమీటర్లు చేరుకోవడం రాష్ట్రానికి శుభసూ చకమన్నారు. యువత భవిష్యత్తుకు, భావితరాలకు, నిరుద్యో గులకు రాజధాని సమస్యకు యువగలంతో సమస్య తీరు తుంది అన్నారు . పాదయాత్రలో లోకేషు అలుపెరుగని పోరాట యోధుడి గా పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలను క్షుణ్ణంగా వింటూ తగిన భరోసా ఇవ్వడంపై ప్రజల్లో వైకాపాపై నమ్మ కం పోయిందన్నారు.లోకేష్ పాద యాత్రను మరింత విజయవంతం చేయాలని ఎన్నారైలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు రిషిధర్ శ్రీనివాస్ యోగేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : మండలంలోని అగర మంగళం దళితవాడకు చెందిన ఇళయరాజా అనే యువకుడు శుక్రవారం నాడు జైన్ ఫ్యాక్టరీ యూనిట్ 2 లో పనిచేస్తుండగా ప్రమాదవస్తు విద్యుత్ షాక్ తగలడంతో అతనిని హుటా హుటిన చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు తర్వాత పోస్టు మార్టం చేశారు ఆస్పత్రి వద్దకు మృతిని బంధువులు అధిక సంఖ్యలో చేరుకొని ఫ్యాక్టరీ యాజమాన్యం మాకు న్యాయం చేయాలని కోరారు.

హంద్రీనీవా కాలువలో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర - పుంగనూరు:-హంద్రీనీవా కాలువలో పడి ఒక యువకుడు మృతి చెందిన సంఘ టన మండలంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి రాయచోటి జిల్లా నిమ్మనపల్లి మండలం రామచర్లపల్లి గ్రామానికి చెందిన రాఘవేంద్ర తన స్నేహితుడిని ద్విచక్ర వాహనంలో మండలంలోని కంటి వారి పల్లి గ్రామంలో వదిలి తిరుగు ప్రయాణంలో హంద్రీనీవా కాలువ సమీపాన గురువారం రాత్రి వస్తుండగా అదుపు తప్పి పడిపోవడంతో అక్కడికక్కడే మరణించడం జరిగిందని పోలీసులు తెలిపారు పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం తెలియజేస్తామని తెలిపారు.

సమిష్టి కృషితో జిల్లాను ముందంజలో నిలుపుదాం

కోవిడ్ కేసులు నమోదులవుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించండి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో సంక్షేమ పథకాల అమలులో సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పిలుపునిచ్చారు.శుక్రవారం జిల్లా సచివాలయంలో ని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన,డి ఆర్ ఓ ఎస్. రాజ శేఖర్,జడ్పీసి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి లతో కలిపి మండల స్థాయిలో సంక్షేమ పథకాల అమలు తీరుకుసంబంధించిన సంక్షేమ శాఖల జిల్లాస్థాయిఅధికారులు,అన్ని మండలాల ఎంపి డిఓలు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమా వేశం లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలు మండల స్థాయి లో పారదర్శకంగా అమలు చేయడంలో అర్హులకు పథకాలు అందజేయడంలో ఎంపిడిఓ కీలకమన్నారు.అన్ని పథకాల అమలులో అందరూ సమన్వయం, సమిష్టి కృషితో పనిచేసి జిల్లాను ముందంజలో నిలిపేందుకు కృషి చేద్దామన్నారు.స్పందన వినతులు సకా లంలో పరిష్కరించాలని, ఆర్థిక అంశాలతో సంబంధం లేని వినతులను సత్వరమే పరిష్కరిం చాలని ,గ్రామ సచివాలయాలలో స్పందన కార్యక్రమం ను కచ్చితంగా నిర్వహించేలాచర్యలు చేపట్టాలనన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించాల నన్నారు.పాఠశాలల్లోజరుగుతున్న నాడు- నేడు పను లను సెలవు దినాలలోపు పూర్తి చేసేలా విద్యాశాఖ అధికారులతోసమన్వయంచేసుకోవాలని పాఠశాలలో పున ప్రారంభమయ్యే సమయానికి పూర్తయ్యేలా కృషి చేయాలన్నారు.ఎండలు తీవ్రత ఎక్కువ అవు తున్న నేపథ్యంలో దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, దీనితో పాటు మండలాలలో ఉన్న నీటివనరులను సద్వినియోగం చేసుకోవడంతద్వారా ఎక్కడాతాగునీటి సమస్యతలెత్త కుండా ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. గృహ నిర్మాణ శాఖకు సంబం ధించి మండలాలలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణం ప్రక్రియవేగవంతమయ్యేలా హౌసింగ్ మరియు ఇంజనీ రింగ్అసిస్టెంట్లతో సమన్వయం చేసుకొని పురోగతి సాధించాలని తెలిపారు.జిల్లాలో కోవిడ్ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పగడ్బందీగా ఫీవర్ సర్వేనిర్వహించా లని కేసులు నమోదైన వెంటనే తీసు కోవలసిన చర్యలపై దృష్టిసారించాలన్నారు..జగనన్న పాల వెల్లువ లో భాగంగా వి.కోట,రామకుప్పం, శాంతిపురం,మండలాలలోజరుగుతున్న పాల సేకరణ ను విస్తరించాలని తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పని దినాలను పెంచా లని ఆదేశించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం, సమగ్ర శిక్ష ఏపిసి వెంకట రమణారెడ్డి,ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ శంకర్ బాబు,డి ఆర్ డి ఏ,డ్వామా, ఐసిడిఎస్ పీడీలు తులసి,గంగాభవాని, నాగ శైలజా, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి ,సిపిఓ, ఉమాదేవి, డిపిఓ లక్ష్మి,చిత్తూరు, పలమనేరు,కుప్పం, డి ఎల్ డి ఓ లు రవికుమార్, ఉమావాణి, శ్రీనివాసులు,ఎపిడీమాలజిస్ట్ శ్రీవాణి,ఎం పిడిఓ లు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

లోకోస్ సేవలు విస్తృతం చేయాలి : చిత్తూరు డిఆర్డిఏ పిడి తులసి

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో స్వయం సహాయక సంఘాల ఆర్థిక ఆర్థిక లావాదేవీలతో పాటు సమగ్ర వివరాలను క్రోడీకరించే విధంగా రూపొందించిన లోకోస్ యాప్ సేవలను విస్తృతం చేయాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. శుక్రవారం చిత్తూరులోని జిల్లా సమాఖ్య సమావేశంలో జిల్లాలో తొలివిడతగా పది మండలాలకు చెందిన ఏపీఎంలు ,సీసీలకు లోకోస్ యాప్ వినియోగంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ యాప్ అంకురార్పణ చిత్తూరు జిల్లాలో జరిగిందని చెప్పారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ ప్రక్రియ ఊపొందుకున్న తరుణంలో విధిగా స్వయం సహాయక సంఘాల సమగ్ర వివరాల కోసం ఈ యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా మండల స్థాయిలో ఏపీఎంలు సీసీలు దీనిపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అందుకోసమే ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు . దీనివల్ల పేపర్ లెస్ తరహాలో స్వయంసహాయక సంఘాల సమగ్ర వివరాలను నిక్షిప్తం చేసుకోవచ్చన్నారు. సంఘాల పుట్టుపూర్వోత్తరాలు, ఆర్థిక లావాదేవీలు, డి ఆర్ డి ఏ ద్వారా సంఘాలకు ఇచ్చిన అన్ని రకాల రుణాలు, వాటిని సంఘ సభ్యులు ఎలా సద్వినియోగం చేసుకున్నారు, సంఘాల బ్యాంకు ఆర్థిక లావాదేవీలు, రుణాల రికవరీ, ఆర్థిక కార్యక్రమాలు, సంఘాలకు పలు పథకాల ద్వారా అందుతున్న లబ్ధి, సంఘాల జీవనోపా దులు, సంఘ సభ్యులరికార్డులు, పుస్తకాల నిర్వహణ తో పాటు అన్ని సమగ్ర వివరాలను ఈ యాప్ లో నిక్షిప్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనివల్ల జిల్లావ్యాప్తంగా అన్ని సంఘాల సమగ్ర వివరాలను సులభతరంగా తెలుసుకునే అవకాశం కలుగు తుందన్నారు. కావున ఏపీఎంలు సీసీలు ఈ యాప్ వినియోగం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ యాప్ వల్ల భవిష్యత్తులో సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా కొనసాగే అవకాశం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఏపీఎంలు సీసీలు ఈ యాప్ పై మండల గ్రామస్థాయిలో సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. అయితే ఏపీఎంలు సీసీలు దీనిపై పూర్తి అవగాహన కల్గి ఉండాలని చెప్పారు. ఇక్కడ శిక్షణ పొందిన ఏపీఎం సీసీ లు తదుపరి గ్రామా స్థాయి సంఘమిత్రలకు పై అంశాలమీద సమగ్ర శిక్షణ కల్పించి భవిష్యత్తులో మంచి ప్రయోజనాలకు నాందిగా మారుతున్న లోకోస్ విధానం పట్ల నిర్లక్ష్యం చేయకుండా సమగ్ర సమాచారాన్ని ఇందులో క్రోడీకరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ శిక్షణ తరగతులను ఏపీఎంలు,సీసీలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇందులో ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని తెలిపారు .జిల్లాలో మిగతా మండలాలకు సంబంధించి ఏపీఎంలు సీసీలకు దశలవారిగా దీనిపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు వెంకటేష్, శంకర్ ,పది మండలాలకు చెందిన ఏపిఎంలు సీసీలు పాల్గొన్నారు.

ఇల్లు నిర్మాణాలు పూర్తయినా... పేదలకు ఇవ్వలేని వైసిపి ప్రభుత్వం

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు సద్దాం భాష వైసిపికి టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టణంలోని నక్క బండ ప్రాంతంలో నిర్మించిన టిడుకో ఇళ్ల వద్ద నిలబడి సెల్ఫీ చాలెంజ్ విసరడం జరిగింది ఆయన ఈరోజు తిడుకో ఇళ్ల ప్రాంతంలో పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టణ పరిధిలో ఏ అభివృద్ధి చేసిందో సెల్ఫీ చాలెంజ్ వైసీపీకి విసరాలని అనుకోవడం జరిగిందన్నారు అందులో భాగంగానే మా ప్రభుత్వంలో పట్టణంలో నివసిస్తున్న ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణాలు చేసి ఇవ్వడం కోసం దాదాపు 2500 తిడుకో ఇళ్లను నిర్మించి పనులు దాదాపు పూర్తి అయినప్పటికీ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న పేదలకు మాత్రం ఇప్పటివరకు ఇల్లు కేటాయింపులు జరగలేదన్నారు మేము నిర్మించిన ఇళ్లకు వైసీపీ నిర్మించినట్లు శిలాఫలకాలు వేసుకోవడంతోపాటు వైయస్సార్ పార్టీ సంబంధించిన రంగులను వేసుకోవడం జరుగుతున్నదన్నారు ఈ సెల్ఫీ ఛాలెంజ్ తో అయినా వైసిపి పెద్దలు వైసిపి ప్రభుత్వం దిగివచ్చి నిర్మాణాలు పూర్తయిన తిడుకో ఇళ్లను నిజమైన లబ్ధిదారులుకు ఇవ్వాలని కోరడం జరిగింది.

ప్రజా వ్యతిరేక , నిరంకుశ, మతోన్మాద ""బిజెపిని సాగునంపుదాం

విశాలాంధ్ర - నగరి : ప్రజలకు సిపిఐ,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిలు నాగరాజు గంగరాజు పిలుపు ఈరోజు దేశవ్యాప్తంగా మోడీ అంటావో భారత్ బచావో అనే నినాదంతో సిపిఐ,సిపిఎం పార్టీల పిలుపుమేరకు నగరిలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య అధ్యక్షతన ఈరోజు ప్రచార బేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచార బేరి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నాగరాజు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గంగరాజు గారు సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మోడీ అమిషా నాయకత్వంలో ఆదాని అంబానీ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగ నంపుదాం ఈరోజు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మోడీ మోడీ అమిత్ షా నాయకత్వంలో భారతదేశంలో ఉన్న దళిత మైనారిటీ వర్గాల పైన దాడులు చేస్తూ నిరంకుశమైన పరిపాలన వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో లిమోడీని గద్దె దించండి ౨- భారతదేశాన్ని కాపాడు కుందంలి ఏప్రిల్ 15 నుంచి 30 వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, అందులో భాగంగా ఈరోజునగరి సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ప్రచార బేరిలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది, కరపత్రాలు పంచడం జరిగింది, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రోజురోజుకు ధరలు పెరుగుతూ నిత్యవసరదారులు పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచడం జరిగింది. సామాన్యులు ఉపయోగించుకుంటే గ్యాస్ వంట గ్యాస్ ధరలను 1200 రూపాయలకు పెరగడం జరిగింది .అయినా బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సమస్యలు కొమ్ముకాస్తూ దేశ సంపదను పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం జరుగుతున్నది మన దేశ ఆర్థిక మూలాలైన బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే ప్రభుత్వ సంస్థలను అమ్మడం జరుగుతోంది దీనివలన సామాజిక న్యాయం తగ్గి, పెట్టుబడుదారులు పెత్తనం పెరుగు తుందని ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు కూడా పూర్తిగా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు,మన రాష్ట్రంలో విభజన చట్టంలోని హామీలను నెరవేర్చకపోగా ప్రత్యేక హోదా రద్దుచేసి, ఆంధ్రప్రదేశ్ మూల స్తంభమైన పోలవరం ప్రాజెక్టునిపూర్తికే చేయకుండా కేంద్ర ప్రభుత్వం నాటకం ఆడుతున్నది .ఆంధ్రప్రదేశ్లో ఉన్న విశాఖ ఉక్కు కంపెనీని అప్పట్లో ఉన్న వాము పక్ష పార్టీల ఎమ్మెల్యేలు రాజీనామాతో అనేకమంది ప్రాణం బలిదానంతో ఏర్పడిన విశాఖ ఉక్కునే ఒక ప్రైవేటుగా అమ్మదాన్ని తీవ్రంగా వ్యతిరేక"స్తున్నాము, రాష్ట్రంలో ఉన్న అధికారుల ఉన్న వైసిపి ప్రతిపక్షం టిడిపి పార్టీలు కేసులకు భయపడి బిజెపితో రాజీతోరని వ్యవహరి స్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర పార్టీలు విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయు కార్మికులు చేసే పోరాటాన్ని కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాషా రాజేంద్ర విజయ్ కుమార్ దేశప్పసిపిఐ పార్టీ జిల్లా నాయకులు మార్కండేయులు, మురళి సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జగదీష్ తంగరాజు మైలు స్వామి ఏ ఐ టీ యు సి నాయకులు విజయకుమార్ బుజ్జి రాజేంద్ర, సతీషు సుబ్రహ్మణ్యం వెంకటేశు నందకుమార్ మని కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలి

-డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్



విశాలాంధ్ర - కార్వేటినగరం: బావి భారత పౌరులైన నేటి విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతై ఉందని జిల్లా విద్యా శిక్షణా సంస్థ(డైట్) ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ అన్నారు. డైట్ అనుబంధ ఆదర్శపాఠశాలలో విద్యార్థుల వీడ్కోలు సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డైట్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెల్ఫోన్లు, సోషల్ మీడియా, ఇంటర్నెట్ ల విస్తృతి దుష్ప్రభావాలను కలిగిస్తోందన్నారు. విద్యార్థిల్లో నైతికతను నియంత్రించ లేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ఉన్నత చదువులు చదివిన నైతికత లేని చదువు వ్యర్థ మని పలు సందార్భాలో ఉదహరించారు. అనంతరం ఆదర్శ పాఠశాల హెచ్ఎం గాజుల నాగశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ, దేశం పట్ల, సమాజం పట్ల గౌరవ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. సామాజిక ఆస్తుల పరిరక్షణ లో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. డైట్ సహకారంతో పాఠశాలలో విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగా విద్యార్థులు జ్యోతి వెలిగించి సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవమందడి, కళ్యాణ్ కుమార్. విమలావతి, కుమారస్వామి. మునిశేఖర్, హసీనాబేగం, విద్యార్థినీ, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం



విశాలాంధ్ర - కార్వేటినగరం: ఆపదలో ఉన్నవారికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వైఎస్సార్సీపీ మండల మహిళా అధ్యక్షురాలు గిరిజారెడ్డి అన్నారు. శుక్రవారం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన జీ. భాగ్యలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండి కింద అందించిన రూ. 10 వేలును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు వైఎస్సార్ భీమాను అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అండగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. అదే విధంగా పేదలను దనవంతులుగా చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళల ఖాతాల్లో జమ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మారుతమేనని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అన్నివిధాల తోడ్పాటును అందిస్తున్న జగనన్నను రానున్న ఎన్నికల్లో ఆదరిం చాలని గుర్తుచేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ ధనంయవర్మ,పంచాయతీ ఇవొ పీఎస్ మణి, చరణ్, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమాన్ని చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

విశాలాంధ్ర - తిరుపతి: రాష్ట్రంలోని ప్రతి గడపగడపకు సంక్షేమాన్ని చేరవేయ డమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండ లంలోని కుర్మాయి పల్లి సచివాలయం పరిధిలోని గ్రామాలలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నారే సోమ శేఖర్, నాయకులు దొరస్వామి, కిషోర్ కుమార్ రెడ్డి, ప్రభు నాయుడు, సర్పంచులు కే బాలాజీ ,భారతి ,జి బాలాజీ ,ఎంపీటీసీలు ఇందు శేఖర్ రెడ్డి ,స్వాతి కమలాపతి రెడ్డి, హేమచంద్ర , చాను తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

----బస్సు షెల్టర్ నిర్మించండి మహాప్రభో----

విశాలాంధ్ర - తిరుపతి: మండలంలోని గుండ్ల కట్టమంచి గ్రామవాసులు తమ గ్రామానికి బస్సు సెంటర్ నిర్మించండి మహా ప్రభో అని వేడుకుం టున్నారు .చెన్నై బెంగళూరు జాతీయ రహదారిలోని ఉన్న తమ గ్రామానికి ఇరువైపులా ఎటువంటి బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు మండుటెం డలో బస్సు కోసం నిల్చుకోవాల్సిన పరిస్థితి ఉందని వాపోతున్నారు. జాతీయ రహదారుల శాఖ అధికారులు లేదా ఆర్ అండ్ బి అధికారులైన చొరవచూపి బస్సు షెల్టర్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా గ్రామస్తులు కోరుకుంటున్నారు.

రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పుంగనూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని పుంగన ూరు నియోజకవర్గ మైనార్టీ నాయకులు పులిచెర్ల మండల టిడిపి ఉపాధ్యక్షులు ఇనాయ్ తుల్లా అన్నారు. రంజాన్ మాసంలో స్వచ్ఛమైన మనసుతో అల్లాదయ-కరుణకు ప్రార్థనలు చేయ డం, చేసిన పాపాలకు, నరకం నుండి విముక్తి కొరకు అల్లాను ప్రార్థించడం వలన అల్లా విముక్తి కల్పిస్తారు. కావున ముస్లిం సోదరులు ముఖ్యంగా పేదలకు దానాలు ఉపవాస దీక్షలు నమాజులతో రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవా లనికోరుతూముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధిపై చర్చకు సిద్ధమా!

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణంలోని 31 వ వార్డులో వార్డు కౌన్సిలర్ కొండవీటి నటరాజ వార్డు ప్రజలతో కలిసి శుక్రవారం రోజునమీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల ముందుటా 31 వ వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ మాజీ ఫ్లోర్ లీడర్ దేశాధి ప్రకాష్ విలేకరుల సమావేశం నిర్వహించి నాపై వ్యక్తిగత విమర్శలు చేయడంతో పాటు వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ప్రభుత్వంపై పార్టీపై విమర్శలు చేయడం జరిగిందన్నారు నేను కౌన్సిలర్ అయ్యి రెండు సంవత్సరాలు కాలంలో దాదాపు ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం తొమ్మిది కోట్ల రూపాయలు వార్డు పరిధిలో ఖర్చు చేయడం జరిగిందన్నారు రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సహకారంతో వార్డు పరిధిలో మినీ బైపాస్ రోడ్డు ను ఏర్పాటు చేయడంతో పాటు ఆర్టీసీ డిపోను కూడా అవార్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అంతేగాక వార్డులో ఉన్న ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయడం ఇలా అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్ట డం జరిగిందన్నారు వార్డులో ఉన్న ప్రజలు ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసిపికి ఆకర్షితులు కావడంతో రోజురోజుకీ వైయస్సార్ పార్టీకి వార్డులో మద్దతు లభించడంతో టిడిపి నాయకుడు దేశాధి ప్రకాష్ ఓర్వలేక తనపై అసత్య ఆరోపణలు వ్యక్తిగత విషయాలు ఆరోపణలు చేయడం జరుగుతున్నది అన్నారు ఇదే టిడిపి నాయకుడికి వార్డు పరిధిలో అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాలు విసరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ముని గోపి కుమార్ సుబ్బరాయప్ప మురళి తదితరులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

టమోటా పంటల క్షేత్రస్థాయి పరిశీలన

- రైతులకు పలు సూచనలు....

విశాలాంధ్ర - వి. కోట: మండలంలో శుక్రవారం ఉద్యాన శాఖ అధికారులు పర్యటించారు. ఈసందర్భంగా బైరుపల్లి, మద్దిమాకుల పల్లి , నడమంత్రం గ్రామాలలోని టమోటా పంటలను చీని, నిమ్మ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి స్థానిక ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన తో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో అధిక ఉష్ణోగ్రతలు కారణంగా టమోటాలో రసం పీల్చే పురుగులు, ఆకు మాడు తెగులు ఉధృతి అధికంగా ఉందని, వాటి నివారణకు అసిఫేట్ అనే రసాయన మందు ఒక లీటరు నీటిలో 1.5 గ్రాముల మందును కలిపి పిచికారి చేయాలని లేదా అసిటామిప్రిడ్ అనే మందు ను ఒక లీటరు నీటిలో 0.3 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. అలాగే ఆకుమాడు తెగులు నివార ణకు సైమోక్సానిల్ తో పాటు మాంకోజెబ్ ఒక లీటరు నీటిలో 2 గ్రాములు లేదా డైమితో మార్ఫ్ తో పాటుమెటిరామ్‌ను ఒకలీటరుకు 1-2గ గ్రాములు కలపి పిచికారీ చేయాలని సూచించారు. అలాగే టమోటా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమంతప్పకుండాడ్రిప్‌ద్వారానీటితడులుఇస్తూఉండాలనిరైతులకు సూచించారు.

ఎపి ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నైనారు శ్రీనివాస్

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా తిరుపతికి చెందిన ప్రముఖ వైసిపి నాయకుడు నైనారు శ్రీనివాస్ నియమి తులయ్యారు... ఇందుకు సంబంధించి రెండు సంవత్సరాల కాలపరిమితి తో ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది..గత ఎన్నికల్లో వైసిపి గెలుపుకు కృషి చేసిన బలిజ సామాజిక వర్గానికి చెందిన నైనారు శ్రీనివాస్ సేవలను గుర్తించిన పార్టీ ఆయనకు ఈ పదవి కట్టబెట్టింది. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి.ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య. ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. .తనకు అప్పగించినపదవి నిసమర్థవంతంగానిర్వహిస్తానని.బాధ్యతగావ్యవహరిస్తానన్నారు.

ముస్లిం మత గురువులకు మోహిత్ రెడ్డి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని మసీదులలో పనిచేస్తున్న మత గురువులకు చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. మండలంలోని 17 మసీదు లలో పనిచేస్తున్న మత గురువులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్ తోఫా అందజేశా మని, అలాగే నెలరోజుల పాటు తమ వ్యక్తిగత పనులను, వ్యాపారాలను పక్కన పెట్టి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ మసీదులలోనే గడిపిన మత గురువుల కుటుంబాలు కూడా ఆనందంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో వారికి ఒక్కొక్కరికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ లోకనాదం, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మునీర్, షాజహాన్, ఎన్.జెడ్. బాబు,ఇలియాస్,ఖాదర్‌బాషామరియు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

బిజెపిని సాగ నంపుదాం - దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: ఏప్రిల్ 14 నుండి 30 వరకు జరిగే సీపీఐ, సి.పి.యం., ప్రచార బేరి ప్రచార కార్యక్రమం లో ఈ రోజుసి.పి.ఐ పట్టణ సమితి అద్వర్యంలో వట్రపాల్యంలో ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ఈసందర్భంగా జిల్లా కార్యావర్గ సభ్యులు మోదుగుల పార్థసారథి మాట్లాడుతూ ఈనెల23తేదీ నజరుగు బహిరంగ సభను జయప్రద చెయ్యాలని తెలియజెసారు ఈకార్యక్ర మంలో పట్టణకార్యదర్శి ఆనంద్ వ్యవసాయకార్మికసంఘం నియోజ కవర్గ కార్యదర్శి బాలయ్య, సమితి సభ్యులు తొండాఆశోక్ బాబు ,అజయ్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో అసంపూర్తిగా నిలిచిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు గురువారం సాయ ంత్రం తాడేపల్లి సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి సలహాదారు ధనంజయ రెడ్డిని, సీఎంఓ సెక్రెటరీ ఆర్. ముత్యాల రాజులను కలిసిన కోరారు. దీనికి స్పందించిన ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి ఇదివరకే ఈ విషయమై ఆదేశాలు ఇచ్చారని, ఆర్థిక శాఖ కార్యదర్శితో మాట్లాడి పది రోజులలో నిధులు విడుదల య్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గూడూరు ఆటో నగర్ ఏర్పాటుకు సంబంధించి ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈడీ శేషగిరి, వివేకానంద రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్ సుబ్బారెడ్డిని కలిసి గూడూరుకి అప్రూవల్ ఆటోనగర్ అడ్మినిస్ట్రేషన్ అప్రూవల్ కూడా ఇచ్చారని తెలిపారు. ఆటో షెడ్లు,మెకానిక్ షెడ్లు నడుపుకునే వారు చాలా పేదవారని, ప్రభుత్వ భూమి కావడంతో షాపులు తక్కువ ధరలకు కేటాయించాలని కోరారు. స్థలం ఖరారు కావడాతో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ తదితర మౌలిక వసతులు కరహల్పించాలని కోరారు. దీనికి స్పందించిన అధికారులు మరో 15 రోజులలోగా చర్యలు తీసుకుంటామని తెలపడంతో ఎమ్మెల్యే వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చరవాణిలో స్థానిక విలేకరులతో వివరాలను వెల్లడించారు. వైఎస్ఆర్ పార్టీ 2019 వచ్చిన తర్వాత గూడూరులో కూరగాయల మార్కెట్, రైతు బజార్, రాజా వీధిలో సీసీ రోడ్డు నిర్మాణం, టీటీడీ నూతన కల్యాణ మండపం, అలాగే 22 కోట్లతో ఏరియా హాస్పిటల్ నూతన భవన సముదాయ నిర్మాణం, 1.15 కోట్ల రూపాయలతో ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం, వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం, సొంత నిధులతో క్లాక్ టవర్, జ్యోతిరావు పూలే దంపతులు, మౌలానా అబుల్ కలామ్, మదర్ థెరిసా, బాబు జగ్జీవన్ రావుల విగ్రహాలు ఏర్పాటు తదితర అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి నిజమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్న వైఎస్ఆర్ పార్టీని ఆదరించాలని గూడూరు నియోజకవర్గం ప్రజలను కోరారు.

నిరుపేద ముస్లింలకు కోళ్ల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం గూడూరు బాలాజీ నగర్ లోని ప్రగతి కార్యాలయంలో రంజాన్ తోఫాలో భాగంగా నిరుపేద ముస్లిం కుటుంబాలు కూడా రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఫిరోజ్ చికెన్ సెంటర్ అధినేత ఫిరోజ్ సహకారంతో 70 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు 70 కోళ్ళు, మార్కెట్ సెల్వి (టమాటా హెూల్ సేల్) సహకారంతో బిర్యానీ చేసుకోవడానికి అవసరమైన టమాటాలు, 2 గోంగూర కట్టలు, మసాలా దినుసులు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా అందించారు. గత నాలుగేళ్లుగా రంజాన్ తోఫాలో భాగంగా బిర్యా నికి అవసరమైన కోళ్లు ఇస్తున్న ఫిరోజ్ కి, టమాటాలు, మసాలా దినుసులు అందిస్తున్న మార్కెట్ సెల్వికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ నాయకులు రహీమ్, అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు కరిముల్లా, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పీఆర్ గ్రానైట్ ప్రభాకర్, ఐటిఐ ప్రభాకర్, కేఆర్ఎం, రాము, పిళ్లెళ్ల శీను, కుమార్ నాయుడు, శ్రీహరి, కోట వెంకటేశ్వర్లు, వెంకట కృష్ణయ్య, నాగరాజు, కృష్ణా రెడ్డి, వాకాటి శ్రీనివాసులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన



విశాలాంధ్ర - దొరవారిసత్రం: మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పాల వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలన్నారు ఫైనాన్సి కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు రుణాల ఇవ్వాలి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేసిన గృహ నిర్మాణం ద్వారా ఇల్లు నిర్మించాలని పెంచిన నిత్యవసర ధరలను తగ్గించాలని మొదలగు వాటి గురించి డిమాండ్ చేస్తూ నిరసన తెలియజేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రత్నయ్య, గుండయ్య, రవి, గురవయ్య, వెంకటయ్య, మనీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఏపీ సీఎం కప్ టోర్నమెంట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : 2022-23 సంవత్సరానికి గాను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఏ.పి సి.ఎం కప్ టోర్నమెంట్‌ను 1 మే 2023 నుండి 05 మే2023 వరకు తిరుపతిలో పురుషులు మరియు మహిళల కొరకు 14 విభాగాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, తిరుపతి కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు.శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ వారు నిజమైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేలా, క్రీడలలో అత్యుత్తమ ప్రతిభను సాధించేందుకు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చి ముఖ్య మంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా వివిధ ప్రోత్సాహక క్రీడా పథకాలను అమలు చేస్తోందని అన్నారు.ఈ సిఎం కప్ టోర్నమెంట్ కు 13 ఉమ్మడి జిల్లాల నుంచి మొత్తం 4999 మంది క్రీడాకారులు హాజరు అవుతారని, అందులో ప్రతి జిల్లా నుంచి 178 మహిళలు, 179 పురుషులు వెరసి మొత్తం 357 మంది ఇలా ఉమ్మడి 13 జిల్లాల నుండి హాజరవుతారని తెలిపారు.ఈ టోర్నమెంట్ లో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, హాకీ, ఖోఖో, కబడ్డీ, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ఉన్నాయని తెలిపారు. ఈ పోటీలు తిరుపతి నగరంలోని14 ప్రదేశాలలో నిర్వహించబడతాయని అన్నారు.జిల్లా యంత్రాంగం ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే మహిళలు, పురుషులు, అధికారులకు మరియు కోచ్ లకు వసతి సదుపాయాలు, త్రాగునీరు, బ్లాంకెట్స్, కార్పెట్లు, భోజన వసతి, రవాణా తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని అందుకు బాధ్యత అప్పగిస్తూ అధికారులకు విధులు కేటాయిస్తామని తెలిపారు.పోటీలో పాల్గొన్న ఆటగాళ్లకు సర్టిఫికెట్లు మరియు బహుమతులు మరియు ఇతరులకు మొమెంటోలు ప్రదానం లాంటివి అందచేయ బడుతుందని తెలిపారు. మీడియా ద్వారా కార్యక్రమాల కవరేజ్ ఉండాలని, ఆటల్లో పాల్గొనేవారికి వైద్య సహాయం అందేలా, భద్రత ఏర్పాట్లు ఉండాలని అధికారులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డీవో కనక నరస రెడ్డి, సిఈఓ సేట్విన్ మురళి కృష్ణ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి రాజ శేఖర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, డి సి హెచ్ ఎస్ ప్రభావతి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం : డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : ప్రతిరోజూ సైకిల్ నడపడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని గూడూరు డీఎస్పీ ఎం. సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం కోట మండలం విద్యానగర్ ప్రాంతానికి చెందిన ఎన్బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సైక్లింగ్ మారథాన్ కార్యక్రమాన్ని 25 కిలోమీటర్ల మేర విద్యానగర్ నుండి గూడూరు పట్టణం వరకు నిర్వహించారు. సైక్లింగ్ మారథాన్ గూడూరు పట్టణానికి చేరుకున్న తరుణంలో గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి విద్యార్థులకు గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద సంఘీభావం తెలుపుతూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిల్ వినియోగంతో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఎన్ బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మారథాన్ నిర్వహించడం అభినందనీయమని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. సైకిల్ వినియోగం ద్వారా పర్యావ రణాన్ని పరిరక్షించవచ్చన్నారు. అదేవిధంగా శారీరిక దృఢత్వం పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ఓలో శ్రీచైతన్య విద్యార్థుల హవా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్థానిక శ్రీరామనగర్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాల యందు చదువుతున్న 217 మంది విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలలో భాగంగా ఐఎన్‌టిఎస్ఓ విభాగంలో ఎంపికై తమ హవా కనబరిచారు. వీరిలో సెకండ్ ప్రైజ్ ఒకరు, నాల్గవ బహుమతి ఇద్దరు, ఐదవ బహుమతి ఇద్దరు, ప్రత్యేక బహుమతి నలుగురు, కన్సోలేషన్ ప్రైజ్ 33, గోల్డ్ బహుమతులు 41, మెరిట్ సర్టిఫికెట్స్‌కు 164 మంది ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. వీరికి బహుమతులు స్థానిక శ్రీకాళహస్తి రూరల్ డిఎస్పి డి.విశ్వనాథవు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జె.ఈశ్వరయ్య మాట్లా డుతూ శ్రీచైతన్య పాఠశాల నుండి 217 మంది విద్యార్థులు ఎంపిక అవ్వడం వల్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు శ్రమించిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఐ.సుబ్రమణ్యం, ఇన్‌ఛార్జులు ఎ.కల్పన, ఎం.జానకి, టి.రామలక్ష్మి, ఐ.జ్యోతి, ఎ.ఓ సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి - సమ్మె విరమించిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర - గూడూరు : ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకుల చొరవతో ఎట్టకేలకు కార్మిక సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్ అంగీకరించారు. శుక్రవారం గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలు 3వ రోజుకు చేరుకున్నాయి. మున్సిపల్ కమిషనర్ ఎట్టకేలకు దీక్షా శిబిరం వద్దకు చేరుకుని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులతో కార్మిక సమస్యలపై చర్చించారు. ప్రధానంగా పెండింగ్ లో ఉన్న జీతాలు చెల్లించాలని, వారానికి ఒకరోజు కార్మికులకు సెలవు ఇవ్వాలని, షూలు, గ్లౌజులు, నూనె అందించాలని, తోపుడు బండ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు. పారిశుధ్య కార్మికుల సమ స్యల పరిష్కారం కోసం ఒక ఉద్యోగిని ప్రత్యేకంగా నియమించాలని, ఇటీవల చనిపోయిన పారిశుధ్య కార్మికుని కుటుంబంలో ఒక రికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. దీనికి స్పందించిన కమిషనర్ కార్మిక సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో పారిశుధ్య కార్మికులు సమ్మెను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి జు. శశికుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి జోగి శివకుమార్, సీఐటీ యూ నాయకులు బీవీ. రమణయ్య, అడపాల ప్రసాద్, సురేష్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు గోపి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

గాలి వానకు కూలిన 50కి పైగా విద్యుత్ స్తంభాలు

- రూ.10లక్షలకు పైగా నష్టం

విశాలాంధ్ర-తొట్టంబేడు: మండు వేసవిలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి తొట్టంబేడు మండలం బోనుపల్లె, కంచనపల్లె గ్రామాల పరిధిలో 50కి పైగా విద్యుత్ స్తంభాలు నేల కూలాయి. ఈ కారణంగా విద్యుత్ శాఖకు రూ. 10లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని ఈ శాఖ తొట్టంబేడు ఏఈ బాలాజీ తెలిపారు. వర్షం సందర్భంగా గాలి విపరీతంగా వీయడంతో విద్యుత్ స్తంభాలు నేలకు వాలినట్లు బాలాజీ తెలిపారు. విద్యుత్ స్తంభాలు కూలడంతో బోనుపల్లె, కంచనపల్లె గ్రామాల పరిధిలో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అయితే ఏఈ బాలాజీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు,సిబ్బందిశ్రమించి త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరించడానికి చర్యలు తీసుకున్నారు. మృతదేహాన్ని మరణాంతర పరీక్షల నిమిత్తం గూడూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కోటమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-కోట: కోట పట్టణంలో వెలసియున్న శ్రీ కోటమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం అన్న ప్రసాద వినియోగ కార్యక్రమాని నిర్వహించారు. చెన్నూరు గ్రామానికి చెందిన నాపా వేణుగోపాల్ రావు,చంద్రకళ దంపతులతో పాటు వారి పిల్లలు గుణసాయి సుజిత్, సాయి నిహారిక ఉభయదాతగా వ్యవహరిస్తూ అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించారు.అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన సుమారు 500 మందికి పైగా భక్తులు అన్న ప్రసాద వినియోగ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి - లక్ష్మీకవిత దంపతుల సమక్షంలో ఉభయదాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం శ్రీ కోటమ్మతల్లి అమ్మవారి పసుపు, కుంకుమ గాజులను సమర్పించి, కండువాలతో సత్కరించారు. శ్రీ షిరిడి సాయి అక్షయ సేవాసమితి అధ్యక్షులు అల్లం రమణయ్య మాట్లాడుతూ శ్రీ కోటమ్మతల్లి ఆశీస్సులతో అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు దాతలు ముందుకొస్తున్నారని,ఇప్పటికే 5 నెలల వరకు దాతలు బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. దాతలందరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలొ ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, అవులసుబ్బయ్య,గాది భాస్కర్,శ్రీరాం సుధాకర్, వన్నగసాయి,వెంపులూరు బాబురావు,సుధాకర్ స్వామి, రామ్మోహన్ రావు,రాయపు సుబ్రమణ్యం,వాకాటి భాస్కర్ రెడ్డి,పెళ్లూరు కోటేశ్వర రెడ్డి, దనుంజయ ఆచారి,ఆలయ సిబ్బంది కావలి ప్రకాష్, కుమార్ , సాయి,సుధీర్, వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

పేటలో క్షుద్రపూజలు కలకలం

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురంలో నిర్మాణంలోవున్న భవనంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్రపూజలు చేయడం పట్టణంలో కలకలం రేపుతుంది. దీనితో స్థానికులు భయాందోళనకు గురవుతు న్నారు. నాయుడుపేట మండలంలోని అరవపెరిమిడి గ్రామానికి చెందిన మదనంబేటి గోపి పట్టణంలోని రాజగోపాలపురం చివరి వీధిలో మూడంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. ఆదివారం పెళ్లకూరు మండలం జీలపాటూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి గోపికి ధాన్యం వ్యాపార విషయమై గొడవ జరిగింది. విషయం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. పోలీసులు ఇరువురికి సర్దిచెప్పి రాజీచేసి పంపించినట్లు తెలిసింది. ఈనేపథ్యంలో గురువారం అమావాస్య కావడం గోపి నిర్మిస్తున్న భవనంలో క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు గుర్తించారు.గోపి తో గొడవపడ్డవారే క్షుద్రపూజలు చేయించి ఉంటారని గోపి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. క్షుద్ర పూజలకు ఉపయోగించే బొమ్మ, దాని చుట్టూ వసుపు కుంకుమ, చిల్లర నాణ్యాలు చూపులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి.ఈవిషయమై శుక్రవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు గోపి తెలియజేశారు.

జామాయిల్ తోటలో వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల పరిదిలోని రెట్టపల్లి గ్రామ సమీపంలో ని జామాయిల్ తోటలో ఝూర?ండ్ రాష్ట్రానికి చెందిన ప్రభుసింగ్ (50) అనుమానాస్పద పరిస్థితి లో ప్రాణాలు కోల్పోయినట్టు చిల్లకూరు పోలీసు వారి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఎస్ఐ బి.గోపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ను అన్ని కోణాలలో చెసి అసలు విషయం బయటకు తీస్తామని తెలిపారు.

వేరు వేరు మోటారు సైకిళ్ళ ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని కలగుంట గ్రామ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన వేరు వేరు మోటారు సైకిళ్ళ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. సేకరించిన వివరాలు మేరకు దొరవారిసత్రం మండలం పరిధిలోని వేణుంభాకం గ్రామానికి చెందిన విన్నమాల మోహన్ (25) అను అతను నాయుడుపేటలో వంట మాస్టర్ పనికి వెళ్లి పని ముగిసుకొని తిరిగి తన స్వగ్రామానికి బైక్ పై వస్తూ ఉండగా కలగుంట గ్రామ సమీపాన రోడ్డు పక్కన ఉన్న హైవే ఫోన్ బూత్ ను అదుపుతప్పి ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు ఇదే క్రమంలో నాయుడుపేట మండలం పెరికలపాటి కండ్రిగ గ్రామానికి చెందిన దినేష్(20) అనేయువకుడు సూళ్లూరుపేటకు వెళ్లి తను పనులను ముగించుకొని తిరిగి తన స్వగ్రామానికి వెళుతూ ఉండగా కలగుంట గ్రామ సమీపాన ఉన్న హైవే బ్రిడ్జిని మోటార్ బైక్ పై వస్తు ఉండగా అదుపుతప్పి డివైడర్ను ఢీకొని ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు ఈ విషయాన్ని తెలుసుకున్న ఇన్చార్జి ఎస్సై కృష్ణారెడ్డి, ఏ ఎస్ ఐ విజయ్ కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన జరిగిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

అభివృద్ధి కావాలంటే టీడీపీని ఆదరించండి

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన శ్రీకాళహస్తి మండలం రెడ్డిపల్లెలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ పల్లెలో ఉన్న సమస్యలను స్థానికులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపదికన కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదన్నారు. రెడ్డిపల్లెలో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప... వైసీపీ వారు ఏ అభివృద్ధి పని చేయలేదన్నారు. జగన్ ప్రభుత్వం నవరత్నాల పేరుతో పేద ప్రజలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందడం లేదని ఆయన వాపోయారు. విపక్ష పార్టీల అభిమానులకు ప్రభుత్వ పథకాలు దక్కకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇక రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు దిష్టి బొమ్మలుగా మారి పోయాయన్నారు. రైతు పండించిన ధాన్యం వీరు సేకరించకుండా మిల్లర్లకు అప్పగించడం వెనుక ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డిలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, కామేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డాలర్స్ గ్రూప్ చైర్మన్ సి.దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్‌తోఫా పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా డాలర్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ సి.దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో డాలర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున శుక్రవారం చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలలో అన్ని మసీదుల వద్ద నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ సోదరి సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కుల, మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగను జరుపుకోవాలని అందరూ సోదర భావంతో ఉండాలని ఆకాంక్షించారు.

చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్

విశాలాంధ్ర - గూడూరు : చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామానాయుడు తెలిపారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లో రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు మపలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రతి సంవత్సరం పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ క్రమంలో రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరు పాత బస్టాండ్ సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి రామానాయుడు మాట్లాడుతూ మా ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : భూగోళాన్ని కాపాడుకోవాలని ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని పరిరక్షించాలని కళాశాల వైస్ ప్రిన్సిపల్ దీనదయాల్ తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ నెల 22న ఎర్త్ డే సందర్భాన్ని పురస్కరించుకుని పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. జువాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భూగోళాన్ని కాపాడుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని పరిరక్షించాలని కోరారు. జువాలజీ విభాగాధిపతి టి. శైలజ మాట్లాడుతూ మన తర్వాత తరాలకు ఈ భూగోళాన్ని సంరక్షించి అందించాలని కోరారు. కాలుష్యం, అడవులు నరికివేతను తగ్గించి భూ ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. వ్యాయామ విభాగాధిపతి నరసింహారావు మాట్లాడుతూ అడవుల నరికివేత ద్వారా భూతాపం ఏర్పడుతుందని, మానవ మనుగడ కష్టతరం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.జమీల, శ్రీకాంత్ రెడ్డి, గీత, మీనాక్షి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కంప్యూటరు శిక్షణతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- ప్రగతి కోఆర్డినేటర్ తులసీరాం రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విద్యార్థులు కంప్యూటరు శిక్షణ తీసుకోవడం ద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రగతి కోఆర్డినేటర్ తులసీరాం రెడ్డి తెలిపారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రేణిగుంట మండలం కరకంబడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కంప్యూటర్ శిక్షణా కార్యక్రమము పూర్తి చేసుకొన్న విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికేట్లు ప్రగతి సంస్థ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధాన ఉపాధ్యాయులు ఆనంద్ మాట్లాడుతూ ప్రగతి సంస్థ వారు భవిష్యత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకొని దూర దృష్టితో సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారని, ఇందులోని పరికరాలన్నియు విద్యార్థులకు చాలా భాగా ఉపయోగపడుతుంది అని తెలిపారు. దీనితో పాటుగా 85 మంది విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటరు నందు 45 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇటువంటి ఆధునిక ల్యాబ్ ను ఏర్పాటు చేసిన ప్రగతి వారికి, సహాయ సహకారాలను అందించిన క్రై, సన్ టీవి నెట్వర్క్ వారికి పాఠశాల తరపున దన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రగతి కోఆర్డినేటర్ తులసీరాం రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఉన్న పాఠశాలల్లో చదువుచున్న గ్రామీణ ప్రాంత విద్యార్థులలో సైన్స్, గణితం పట్ల ఉన్నటువంటి భయాలను తొలగించడానికి, ప్రయోగాత్మకంగా చెప్పడానికి సైన్స్ స్టెమ్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడుతాయని, దీని ద్వారా విద్యార్థులలోని భయాలు తొలగి వారు సక్రమంగా పాఠశాలకు రావడం జరుగుతుంది అని తెలిపారు. కంప్యూటరు శిక్షణ పొందిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించి వారికి సర్టిఫికేట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, జహాంగీర్, ప్రగతి మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, సిబ్బంది ఉషారాణి, చైతన్య పాల్గొన్నారు.

రూ.3.50 లక్షల విలువైన రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-కోట: కోటలో శుక్రవారం గ్రీన్ ఫౌండేషన్ దాతృత్వంతో 550 మంది పేద ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా రంజాన్ తోపాను పంపిణీ చేశారు.ఒక్కొక్కరికి 650 రూపాయలు విలువైన 15 రకాల నిత్యవసర సరుకులు అందజేశారు.కోట వాకాడు చిట్టమూరు మండలాలకు చెందిన పేద ముస్లింలు ఈ సరుకులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్, సభ్యులు అక్బర్ బాషా. నౌషాద్,బాబు,తెదేపా నాయకులు శంషుద్దీన్, సురేష్, తీగల సురేష్ బాబు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో నిందితుడు అరెస్టు

విశాలాంధ్ర-కోట: కోట మండలం గోవిందపల్లిలో ఈనెల 18వ తేదీన ఆరో తరగతి విద్యార్థిని పై అత్యాచారం చేసిన కేసులో నిందితుడు మేకల శ్రీనివాసులు ను తిరుపతి దిశా డి.ఎస్.పి రామరాజు అరెస్ట్ చేశారు. ఈనెల 18వ తేదీన ఆరో తరగతి విద్యార్థిని చెరువులో చేపలు తెచ్చుకునేందుకు వెళ్లగా నిందితుడైన మేకల శ్రీనివాసులు అత్యాచారానికి వడిగట్టాడు.బాధితురాలు తల్లి ఫిర్యాదు మేంకు ఎస్సై పుల్లారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.ఈ క్రమంలోనే శుక్రవారం మేకల శ్రీనివాసులు అరెస్ట్ చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు.